## పైసా ఖర్చులేకుండా కొలువుకొట్టా..



కురవి : మాది కురవి గ్రామం. మా అమ్మానాన్నలు బాదె బాబురావు, రమ. నిరుపేద కుటుంబమైనా కష్టపడి చదివి కొలువు సాధించాను. హైదరాబాద్‌లో బీటెక్‌లో చేస్తూ, ఓలా బైక్ తోలుకుంటూ, ఫైనాన్స్ కంపెనీల్లో పార్టు టైంగా పనిచేస్తూ బీటెక్ పూర్తి చేశాను. బీటెక్ మొదటి సంవత్సరం 2016లో కానిస్టేబుల్ ఉద్యోగానికి ప్రయత్నించా. 10 మార్కులతో కొలువు చేజారింది. 2018లో మరోసారి ప్రయత్నించా. కేవలం రెండు మార్కులతో జాబ్‌కు దూరమయ్యాను. చుట్టుపక్కల వారి చిన్నచూపు, కసి నాలో పట్టుదలను పెంచాయి. మూడోసారి ప్రయత్నిద్దామని హైదరాబాద్‌లోని రూంలో ఉండి మరీ చదువుకున్నాను. 129 మార్కులు సాధించి ఓపెన్‌లో బెటాలియన్‌కు ఎంపికయ్యాను. ఒక్క మార్కుసాధిస్తే ఏఆర్ వచ్చేది. 2016 నుంచి ఇప్పటి వరకు సిందూవర్మ కోచింగ్ సెంటర్‌లోనే రాటుతేలాను. మూడు పర్యాయాలు ఈవెంట్స్‌లో టాప్‌లో నిలిచాను. ఒళ్లుహూనమైనా కుటుంబ ఆర్థిక పరిస్థితులను అవగతం చేసుకుని కష్టపడ్డా. తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు. జాబ్ రావాలంటే పైరవీలు చేయాలని నా చిన్నతనంలో విన్నా. నా ఆర్థిక పరిస్థితికి జాబ్ రావడం కష్టమే అనుకున్నా. కానీ, తెలంగాణ ప్రభుత్వం పారదర్శకత.., ఎక్కడా వైఫల్యం లేకుండా ఈవెంట్స్‌లో కూడా పరుగెత్తినప్పుడు కాలికి చిప్ పెట్టి అర్హులైన వారికి ఉద్యోగం వచ్చేలా చేశారు. నా చదువుకు, ఉద్యోగానికి ఎందరో సహకరించారు. వారందరికీ కృతజ్ఞతలు.

– బాదె సందీప్( టీఎస్ఎస్పీ, బెటాలియన్)



కసరత్తు చేస్తున్న బాదె సందీప్(ఫైల్)

# కష్టపడ్డారు.. కొలువు కొట్టారు

**పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు జిల్లాలో 199 మంది ఎంపిక**

**బయ్యారంలో ఒకే కుటుంబంలో ముగ్గురికి ఉద్యోగాలు**

మహబూబాబాద్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ) :నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ఏర్పడి తెలంగాణ రాష్ట్రంలో ఒక్కో ఆకాంక్ష నెరవేరుతున్నది. ప్రజల అవసరాలతోపాటు వారికిచ్చిన హామీలు నెరవేరేలా బీఆర్ఎస్ సర్కారు ముందుకెళ్తున్నది. ఒక్కోరంగాన్ని అభివృద్ధి చేస్తున్నది. ప్రాజెక్టులు, చెక్‌డ్యాంల నిర్మాణం, చెరువులు, కుంటల బలోపేతంతో సాగునీళ్లు పుష్కలంగా లభించి రైతులు ఏటా రెండు పంటలు పండిస్తూ ఆర్థికంగా పరిపుష్ఠం కాగా, ఉమ్మడి పాలనలో నిర్లక్ష్యానికి గురైన రంగాలను గాడిలో పెట్టి నిధులను సమీకరించి, పల్లెలు, పట్టణాలను అభివృద్ధి బాట పట్టించింది. ఇక నియామకాల అత్యంత పాదర్శకంగా ముందుకెళ్తున్న ప్రభుత్వం ఒక్కోశాఖలో ఖాళీలను గుర్తించి భర్తీ చేస్తూ, యువతకు ఉపాధి కల్పిస్తున్నది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీస్ విభాగంలో ఎక్కువ మొత్తంలో పోస్టులను భర్తీ చేసింది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా 15,750 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ కోసం తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసి, అభ్యర్థులను ఎంపిక చేసి బుధవారం తుది ఫలితాలను విడుదల చేసింది. ఇందులో జిల్లాలో స్థానిక కోటలో 115 మంది సివిల్, మరో 84 మంది ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో మొత్తం 199 మంది ఎంపికయ్యారు. ఇంకా ఓపెన్ కోటాలో కూడా జిల్లాకు చెందినవారు ఉన్నారని, వారి వివరాలు రెండు రోజులు తెలుస్తాయని పోలీసు అధికారులు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 12, 13వ తేదీల్లో సంబంధిత ధ్రువపత్రాలు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సమర్పించాలని సూచించింది. పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల్లో చాలామంది పేదలు ఉన్నారు. కష్టపడి చదివి కొలువులు కొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నియామకాలు చేపట్టడంతో తమకు ఉద్యోగాలు దక్కాయని ఆనందపడుతున్నారు. కురవి మండల కేంద్రంలోనే 10 మంది యువత ఉద్యోగాలు పొందారు. అదేవిధంగా బయ్యారం మండలంలో ఒకే కుటుంబంలో ముగ్గురికి కానిస్టేబుల్ ఉద్యోగాలు వచ్చాయి. ఇలా జిల్లాలో 199మందికి స్థానిక కోటలో ఉద్యోగాలు రావడంతో వారి కుటుంబాల్లో ఆనందం నెలకొన్నది. మహబూబాబాద్ జిల్లా పరిధిలో కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షను గతేడాది ఆగస్టు 28వ తేదీన నిర్వహించారు. 10,190 మంది గాను 9,432 మంది పరీక్ష రాశారు.758 మంది గైర్హాజరయ్యారు. 33 పరీక్షా కేంద్రాల్లో ప్రిలిమినరీ రాత పరీక్షను నిర్వహించారు. బుధవారం ప్రకటించిన ఫలితాల్లో జిల్లా నుంచి 199 మంది స్థానిక కోట నుంచి ఎంపిక కావడం ఆయా కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## నాలుగోసారి విజయం వరించింది..

కురవి : ఇతడి పేరు రామడుగు నాగరాజు. కురవి గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ కుటుంబం. తండ్రి వెంకటాచారి, తల్లి అరుణ, తమ్ముడు గణేశ్. వీరిది నిరుపేద కుటుంబం. రోజూ కూలీకి వెళితేగానీ ఇల్లుగడవని పరిస్థితి. 2012వ సంవత్సరంలో పోలీసు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ రాగా, మొదటి సారి పరీక్షకు రాశాడు. అర మార్కుతో కొలువుకు దూరమయ్యాడు. తల్లి అరుణ మళ్లీ ప్రయత్నించమని ప్రోత్సహించింది. కానీ, భగవంతుడి చిన్నచూపుతో 2014లో డెంగీతో తల్లి దూరమైనా ఆమె కోరిక నాగరాజుకు ఊపిరిపోసింది. 2016లో 98 మార్కుల కటాఫ్‌కు 97రావడంతో మళ్లీ నిరాశే ఎదురైంది. వదులుకుందామనుకున్న సమయంలో తండ్రి ప్రోత్సహించాడు. మూడోసారి 2018లో 100.25 కటాఫ్ గాను 100 మార్కులు సాధించినా ఉద్యోగం రాకపోవడంతో నాగరాజు మరింత నిరాశ చెందాడు. మళ్లీ నోటిఫికేషన్ పడింది. ఈ సారి ఎలాగైనా జాబ్ మిస్ కావొద్దని కష్టపడ్డాను. కోచ్ సిందూవర్మ, మిత్రులు డోర్నకల్ యువజన నాయకుడు డీఎస్ రవిచంద్ర దృష్టికి తీసుకెళ్లడంతో డైట్ ఖర్చు భరిస్తానని చెప్పారు. దీంతో మళ్లీ ప్రాక్టీస్ మొదలెట్టాడు. తమ్ముడు హైదరాబాద్‌లో వెబ్ డిజైన్ కోర్సులో ఉద్యోగం చేస్తూ అన్న చదువుకు అండగా నిలిచాడు. బాబాయిలు నర్సింహాచారి, శ్రీనివాస్ ఆర్థికంగా చేయూతనిచ్చారు. ఈ సారి ఓపెన్‌లో 119 మార్కులు సాధించి బెటాలియన్‌లో ఉద్యోగం సాధించాడు. తెలంగాణ ప్రభుత్వ పాలసీ ద్వారానే తనకు ఉద్యోగం వచ్చిందని గర్వంగా చెప్పాడు. ఎక్కడ చిన్న పొరబాటు జరగకుండా అర్హత ఉన్నవారికే ఉద్యోగాలు వచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. అన్ని ఆన్‌లైన్‌లో కాబట్టి ఎవరినీ బతిలాడాల్సిన పరిస్థితి లేదు. మా అమ్మ అరుణ, నాన్న వెంకటాచారి ఆశీర్వాదంతో కొలువు కొట్టానని నాగరాజు తెలిపాడు.



ప్రాక్టీస్ చేస్తున్న నాగరాజు

# మానుకోటకు తలమానికం..అంబేద్కర్ సెంటర్

- జిల్లా అభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తా..
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- ఎంపీ కవితతో కలిసి అంబేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ

మహబూబాబాద్, అక్టోబర్5 : మానుకోటకు అంబేద్కర్ సెంటర్ తలమానికంగా నిలుస్తుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కోర్టు సెంటర్‌లో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని గురువారం ఎంపీ, జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. పదిమంది నాకు తోడుగా ఉండండి.. మానుకోటను ఊహించనంతగా అభివృద్ధి చేస్తానన్నారు. ఆర్టికల్–3 ప్రకారం చిన్న జిల్లాలు అయితే మరింత అభివృద్ధి అవుతుందనే సీఎం కేసీఆర్ జిల్లాలను పునర్విభజించి, అభివృద్ధి పథాన నడిస్తున్నారని కొనియాడారు. తనను రెండుసార్లు గెలిపించిన మానుకోట ప్రజల రుణం తీర్చుకుంటానని, మరోసారి ఆశీర్వదించాలని కోరారు. నిరుపేదలకు ఇంటి స్థలాలను ఇప్పించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అలివేలు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి, తహసీల్దార్ ఇమ్మానుయేల్, యాళ్ల పుష్పలతారెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు కామ సంజీవరావు, ఇనుగుర్తి సుధాకర్, దర్శనం రామకృష్ణ, కుర్ర మహేశ్, డాక్టర్ డోలి సత్యనారాయణ, మార్నేని వెంకన్న, చిట్యాల జనార్దన్ పాల్గొన్నారు.

### ఆటోనగర్ కోసం 12.1 ఎకరాలు కేటాయింపు

మానుకోట అభివృద్ధికి అహర్నిశలు పని చేస్తానని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. గురువారం 17వ వార్డులో రూ.50లక్షలు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సీడీఎఫ్ ఫండ్ రూ.10లక్షలతో సీసీరోడ్ల పనులకు ఆయనకు శంకుస్థాపన చేశారు. కౌన్సిలర్ యాళ్ల పుష్పలతారెడ్డి ఆధర్యంలో మహిళలు ఎమ్మెల్యేకు పూలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మానుకోట నియోజక అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌తో మాట్లాడి మరిన్ని నిధులు తీసుకొస్తానని చెప్పారు. మెకానిక్‌లు, ఆటోమొబైల్ షాపుల నిర్వాహకుల డిమాండ్ మేరకు నాడు ఆటోనగర్‌కు హామీ ఇచ్చానని, ఆ మాటను నెరవేర్చేందుకు జిల్లా కేంద్రంలో 12 కేటాయించేందకు కృషి చేస్తానని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. అదేవిధంగా పని చేసే ప్రభుత్వానికి ప్రజలు ఎల్లవేళలా అండగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, పట్టణ యూత్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



17వ వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I, the undersigned **MOHAMMAD SHAMSHAD** (New Name), previously called **SHAMSHAD BANU** (Old Name), R/o. H.No. 16-11-449/4/A, Chintal, Near Rajadhani Functional Hall, Warangal City & Dist. -506002, T.S, India, and solemnly declar.

NTW-13447

**CHANGE OF NAME**

★I. the undersigned **VENISHETTY MANJULA** (New Name), previously called **R MANJULA DEVI** (Old Name), R/o. H.No.4-5-30, Kumarpally Market, Hanamkonda, Hanmakonda Dist.- 506001, T.S, India, and solemnly declare.

NTW-13446

**WANTED**




★**రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల** సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-310380

**SHUTTERS FOR RENT**



★నిర్మల మాల్ నందు 12, 13 నెంబర్లు కలిగిన రెండు షటర్లు పొడుగు–20, వెడల్పు–24 గా ఉన్నవి. కిరాయికి ఇవ్వబడును. సంప్రదించండి K.Naveen, 6304966225, 9912819164.

NTW-315335

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

**VAAGDEVI**
**INSTITUTE OF MANAGEMENT SCIENCES**
Approved by AICTE, New Delhi and Affiliated to KU, Warangal
Khammam Road, Bollikunta, Khila Warangal (Mandal),Warangal-506 005, Telangana State

**ADMISSION NOTIFICATION FOR MBA B-CATEGORY SEATS**

Candidates seeking admission in to **MBA** course under B-Category seats for the **academic year 2023-24** should apply in the prescribed application form available in the college website or college office on all working days. Last date for submission of application is **05:00pm on 09.10.2023**. Admissions will be made as per the guidelines issued by the Secretary, TSCHE.

Date:06.10.2023 Sd/- Director

CET Code: VGIM 8886536969, 8297376969